News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :37 | ఖమ్మం | గురువారం, మార్చి 27, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## సన్న బియ్యం అయినా పేదలకు సాఫీగా అందేనా?


- రేషన్ బియ్యం దళారులకు ప్రభుత్వం చెక్ పెట్టేనా?
- ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యం పకడ్బందీగా పేదలకు అందేలా చూడాలి అంటున్న ప్రజలు

**సీకే న్యూస్ ప్రతినిధి వేములపల్లి మార్చి 26** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి నిర్ణయం రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని దృఢ సంకల్పంతో ఈనెల(30)ఉగాది నుండి ప్రభుత్వ లాంచనంగా ప్రారంభించాలని నిర్ణయించడంతో రాష్ట్రంలోని చాలామంది పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇదే తరుణంలో ప్రజలలో ఎన్నో అనుమానాలు,అపోహలు వ్యక్తం వ్యక్తపరుస్తున్నారు ప్రస్తుతం ఇచ్చినటువంటి దొడ్డు బియ్యం కోసం రేషన్ షాప్ కు వచ్చే లబ్ధిదారులకు రేషన్ డీలర్లు వారికి అందించాల్సిన బియ్యం అందించకుండా గోడౌన్ నుండి సమయానికి లోడు రాలేదనో,తెలిసి తెలియని కొంతమందికి వేలిముద్ర పడడం లేదని రకరకాల సాకులు చెబుతు వారి బియ్యాన్ని ఇవ్వ లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలా లబ్ధిదారులకు ఇవ్వకుండా ఉంచుకున్నటువంటి కోటబియ్యాన్ని మధ్య దళారుల ద్వారా జిల్లా రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్న క్రమంలో అధికారులకు,పోలీసులకు పట్టుబడిన దాఖలాలు ఎన్నో కావున ఇకనైనా దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఇచ్చే తరుణంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు రేషన్ షాపులపై నిగా పెట్టి పేద ప్రజలకు సన్న బియ్యం సాఫీగా చేరేలా చూడాలని కోరుతున్నారు

వివరాలు 2లో..



## అయ్యో రామా... హతవిధీ





- అక్రమ నిర్మాణం కుప్పకూలింది
- ఏడుగురు విగత జీవులయ్యారు
- గత జులై లోనే అధికారులకు ఫిర్యాదు చేసిన మానవ హక్కుల పరిరక్షణ సంస్థ
- మామూళ్ల మత్తులో జోగుతున్నా సంబంధిత అధికారులు
- అధికారుల నిర్లక్ష్యంతో గాలిలో కలిసిన 6 గురి ప్రాణాలు

సి కె న్యూస్ ప్రతినిధి సాయి కౌశిక్

వివరాలు 2లో..

భద్రాచలంలో ఘోరం. నిర్మాణంలోని ఆరు అంతస్థుల భవనం కుప్పకూలిపోగా.. ఏడుగురు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ దుర్ఘటన బుధవారం మధ్యాహ్నం జరిగింది. టూ ప్లస్ వన్ భవనం నిర్మాణానికి అనుమతి తీసుకుని.. ఫైవ్ ప్లస్ వన్ తో అపార్ట్మెంట్ను నిర్మిస్తుండగా.. ఈ విషాదం జరిగింది. రియల్ ఎస్టేట్ పాపం పండింది. కానీ ఏడుగురు భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల ఆధారం కూలిపోయింది. ఈ భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చిన కొత్తగూడెం పట్టణ అభివృద్ధి సంస్థ.. భద్రాచలం మున్సిపాలిటీ.. అధికారులందరూ దోషులే. కుడా వైస్ చైర్మన్, బీఎంసీ కమిషనర్.. టౌన్ ప్లానర్.. బిల్డింగ్ ఇన్స్ పెక్టర్ సహా అందరూ జైలుకు వెళ్లేందుకు అర్హులే. చూద్దాం పాలకులు ఏంచేస్తారో? మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించి.. అసలు సమస్యను పక్కదోవ పట్టిస్తారో? లేక నిజాన్ని నిజాయితీగా నిరూపిస్తారో.. చూద్దాం.



## మంత్రివర్గంలో మా.. సామాజికవర్గానికి అవకాశం కల్పించండి...



సి కె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ లంబాడీ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, ఎమ్మెల్యేలు బాలు నాయక్ , మాలోత్ రాందాస్ సహా పలువురు నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో తమ లంబాడీ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కోరుతూ రాసిన లేఖను సీఎంకు అందించారు.

వివరాలు 2లో..


## జపాన్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం



:రాజధాని అమరావతిలో ఈరోజు జపాన్ రాయబారి కెయిచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమైనట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ భేటీలో పరస్పర సహాయసహకా రాలపై కీలక చర్చ జరిగినట్లు ముఖ్యమంత్రి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. అమరావతిలో జపాన్ రాయబారి కెయిచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమయ్యాం. ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం, ఆంధ్రప్రదేశ్‌లో జపాన్ పెట్టుబడులను విస్తరించడంపై చర్చలు జరిగాయి.

వివరాలు 2లో..

## కేటీఆర్ పై రెండు కేసులు నమోదు




- నకిరేకల్ లో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం
- కేటీఆర్ తనపై ఆరోపణలు చేశారంటూ రజిత ఫిర్యాదు
- నిందితులతో తనకు సంబంధాలు ఉన్నాయని ట్వీట్ చేశారన్న రజిత

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదయ్యాయి. నకిరేకల్ లో పదో తరగతి తెలుగు క్వశ్చన్ పేపర్ లీక్ అయిందంటూ సోషల్ మీడియాలో కేటీఆర్

వివరాలు 2లో..

## ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు..



వివరాలు 2లో..

- కమీషన్లు తీసుకుంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన భట్టివిక్రమార్క
- అధికార పార్టీ నేతలు కమీషన్లు తీసుకుంటున్నారనే ప్రచారం సాగుతోందన్న కేటీఆర్
- ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలన్న భట్టివిక్రమార్క
- కేటీఆర్ ఆరోపణలు నిరూపించకుంటే సభలో క్షమాపణ చెప్పాలని డిమాండ్

## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట




- వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ పై సీఐడీ కేసు నమోదు
- మిథున్ రెడ్డిని నిందితుడిగా చేర్చిన సీఐడీ
- ఏప్రిల్ 3 వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దన్న హైకోర్టు

వివరాలు 2లో..

## కాళేశ్వరం, మేడిగడ్డ డిజైన్‌లోనే లోపాలు

- ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చాక మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై దృష్టి సారిస్తామన్న మంత్రి
- కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలు ఉన్నాయన్న మంత్రి
- ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక ఎదురుదెబ్బ అన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి

వివరాలు 2లో..



## హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను.. నేను తెలుగు బిడ్డను

- తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానన్న సీతక్క
- తనకు హిందీ, ఇంగ్లీష్ రాదని చెప్పడం సరికాదన్న సీతక్క
- అక్బరుద్దీన్ ఒవైసీని ఉద్దేశించి మంత్రి సీతక్క వ్యాఖ్యలు

వివరాలు 2లో..

'నేను తెలుగు గడ్డ మీద పుట్టాను. నా మాతృభాష తెలుగు. అందుకే నేను హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను. నేను తెలుగు వ్యక్తిని" ద అని తెలంగాణ మంత్రి సీతక్క శాసనసభలో అన్నారు. మజ్లిస్ పార్టీ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్



## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది



- పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు, అనుమతులు మంజూరు
- బ్రిడ్జ్ నిర్మాణానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్న పవన్
- నిర్మాణం పూర్తయితే ప్రజల కష్టాలు తీరుతాయని వ్యాఖ్య

వివరాలు 2లో..

## శాంతిభద్రతలపై రాజీ ప్రసక్తే లేదు

సభలో స్పష్టంచేసిన మంత్రి శ్రీధర్‌బాబు

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం



వివరాలు 2లో..

# అయ్యో రామా.. హతవిధీ

ప్రమాదానికి కారణమైన వారిని జైలుకు పంపించాలి.

ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా చట్ట ఉల్లంఘన జరిపి వందలాది అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లనే ఇంత ఘోర ప్రమాదం జరిగిందని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీపతి శ్రీనివాస్ అనే వ్యక్తి భక్తి ముసుగులో ఎటువంటి అనుమతులు లేకుండా 35 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇంటిపై 6 అంతస్తుల అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని తక్షణమే నిర్మాణాన్ని నిలుపుదల చేసి కూల్చివేయాలని ఎంతమంది అధికారులకు ఫిర్యాదు చేసిన ఉపయోగం లేకుండా పోయిందన్నారు.

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య వివరించగా గ్రామ పంచాయతీ కార్యదర్శి పిలిపించి తక్షణమే అక్రమంగా నిర్మించిన అంతస్తులను కూల్చివేయాలని ఆదేశించిన గ్రామపంచాయతీ అధికారి పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి అధికారుల సూచనలను లెక్క చేయకపోవడం వల్లనే ఇంతమంది చావుకు కారణమయ్యారని ఆయన అన్నారు. 9 అంగుళాల పిల్లర్ పై 6 అంతస్తులు ఎలా నిలబడతాయని అధికారులను ప్రశ్నించిన పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఐటీడీఏ పీవో, జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించమని వినదులు ఇచ్చిన పరిష్కారం జరగక ప్రాణాలు పోవడం జరిగిందన్నారు. దీనిపై గతంలోనే తెలంగాణ

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలు పోయేందుకు కారణమైన పంచాయతీ అధికారులపై కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకొని ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.

# సన్న బియ్యం అయినా పేదలకు సాఫీగా అందేనా?

**చాలా ప్రాంతాల్లో రేషన్ షాపులోనే బియ్యం కొనుగోలు చేస్తున్న రేషన్ డీలర్లు:-**

ప్రస్తుతం ఇస్తున్నటువంటి దొడ్డు బియ్యాన్ని చాలా ప్రాంతాల్లో రేషన్ డీలర్లే లబ్ధిదారుల నుండి కొనుగోలు చేస్తున్నారని గుసగుసలు వినపడుతున్నాయి అలాకాకుండా ఇప్పుడు ఇచ్చే సన్న బియ్యం విషయంలో ఇలాంటివి జరగకుండా సివిల్ సప్లై అధికారులు సదరు రేషన్ డీలర్ల పై నిఘ పెంచి అర్హులైన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఒక్క సన్న బియ్యం గింజ ప్రజలకు అందేలా చూడాలని పలువురు నాయకులు ప్రజలు కోరుకుంటున్నారు

**వచ్చిన బియ్యం లోడు సగం మధ్యలోనే మాయం:**

మొన్నటి వరకు వివిధ ప్రాంతాలకు ఎఫ్సీఐ గోదాం నుండి రేషన్ షాపులకు వెళ్లేటటువంటి రేషన్ బియ్యం వారు ఇస్తున్నటువంటి రేషన్ షాపులో కాకుండా వివిధ ప్రాంతాలలో బియ్యం బస్తాలు దిగుమతి చేస్తున్నారని వినికిడి అలా కాకుండా అధికారులు వచ్చినటువంటి సరుకుని వారు రేషన్ ఇచ్చే ప్రాంతంలోనే దిగుమతి అయ్యేలా చూడాలని పలువురు కోరుకుంటున్నారు

**ఇట్టి విషయమై వేములపల్లి మండల తహసిల్దార్ పుష్పలత మాట్లాడుతు దొడ్డు బియ్యానికి సంబంధించినటువంటి లెక్కలు మొత్తం డీలర్లను సబ్మిట్ చేయమని చెప్పడం జరిగిందని.అలాగే ప్రభుత్వం ప్రారంభించబోయే రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం విషయంలో రేషన్ డీలర్లు ఎలాంటి అవకతవకలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు**




# మంత్రివర్గంలో మా.. సామాజికవర్గానికి అవకాశం కల్పించండి...

- మొదటి పేజి తరువాయి

అలాగే రాష్ట్రంలో ఉన్న లంబాడీ సామాజిక వర్గం గత ఎన్నికల్లో పూర్తిగా కాంగ్రెస్ కు అండగా నిలచిందని ప్రస్తావించారు. 32 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ లంబాడీల అభివృద్ధికి సహకరిస్తుందని ఆశిస్తున్నామని వారు అన్నారు. మంత్రి వర్గ విస్తరణలో లంబాడీలకు స్థానం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లకు కూడా లేఖ రాశామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలిపారు.

## ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ పై సిట్ : సీఎం రేవంత్ రెడ్డి

బెట్టింగ్ యాప్, ఆన్ లైన్ గేమ్ ల పట్ల అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం (సిట్) ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్ లైన్ గేమ్ ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు రేవంత్. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామన్నారు రేవంత్. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతో మంది బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సీఎం రేవంత్. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు..

బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు రేవంత్. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు రేవంత్ . వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు రేవంత్. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు రేవంత్. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని ప్రశ్నించారు రేవంత్.

# ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు..

తెలంగాణ శాసనసభలో సిరిసిల్ల శాసనసభ్యుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. అధికార పార్టీ నేతలు కమీషన్లు తీసుకుంటున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.సభలో కేటీఆర్ మాట్లాడుతూ, పనులు కావాలంటే కాంగ్రెస్ నేతలు 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారనే ప్రచారం జరుగుతోందని అన్నారు. ఈ వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క స్పందిస్తూ, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మండిపడ్డారు.కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు, భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టడంతో సభలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమీషన్ తీసుకుంటున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని, లేదంటే సభలోనే క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. అనవసర ఆరోపణలతో సభను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు. కేటీఆర్ గౌరవంగా మాట్లాడుతారని ఊహించానని, సభనే కాదు, రాష్ట్రాన్నే తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మైకు ఉందని ఇష్టారీతిన మాట్లాడవద్దని ఆయన అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

బీఆర్ఎస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. శాసనసభ్యుల ప్రవేశద్వారం వద్ద వారు నిరసనకు దిగారు. "20 శాతం, 30 శాతం కమీషన్ల పాలన", "దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం" అంటూ నినాదాలు చేశారు.

# కాళేశ్వరం, మేడిగడ్డ డిజైన్‌లోనే లోపాలు

మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ రిపోర్ట్ వచ్చిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారి స్తామన్నారు. మరో వారం రోజుల్లో ఎన్డీఎస్ ఏ రిపోర్ట్ వస్తుందన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఉత్తమ్ వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ ఫైల్స్ వాడారని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ కూలడం సమస్య కాదు.. మేడిగడ్డ డిజైన్ లోనే లోపం ఉందన్నారు. డ్యామ్ మొత్తం కొట్టుకుపోయే ప్రమాదం ఉందని చెప్పారు.

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు మంత్రి ఉత్తమ్. ఉమ్మడి ఏపీ కంటే బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్నారు. 811టీఎంసీలకు 512 టీఎంసీలు ఆంధ్రాకు రాసిచ్చారని విమర్శించారు. తాము వచ్చాకు కృష్ణాబోర్డులో సమస్యను లేవనెత్తామన్నారు ఉత్తమ్. ఎస్ఎల్ బీసీ ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు ఉత్తమ్. ప్రపంచ స్థాయి నిపుణులను భాగస్వామ్యంచేసి సహాయక చర్యలు కొనసాగిస్తామన్నారు.తమ్మడి హట్టి దగ్గర ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూర య్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో పవన్ స్పందిస్తూ... తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# శాంతిభద్రతలపై రాజీ ప్రసక్తే లేదు

- మొదటి పేజి తరువాయి

చేశారు. శాంతిభద్రతల అంశంపై బుధవారం శాసనసభలో జరిగిన చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి తరఫున శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... "రాష్ట్రంలో నేరాలు పెరిగాయన్న ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదు. ఠాణాలకు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చాం. అందుకే సంఖ్యాపరంగా కేసులు పెరిగినట్లు కనిపిస్తున్నాయి. భారాస హయాంలో ఫిర్యాదుదారులను బెదిరించి, కేసులు పెట్టకుండా చూశారు. స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు క్యూఆర్ కోడ్ విధానం అమలు చేస్తున్నాం. సైబర్ నేరగాళ్ల నుంచి నిరుడు రూ.183 కోట్లు రికవరీ చేశాం. కొత్తగా 10 వేల సీసీ కెమెరాలను కొనుగోలు చేసి, వాటిని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేస్తున్నాం. దిల్లీలోని పటౌడీ హౌస్‌లో తెలంగాణ భవన నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం. అసెంబ్లీ, మండలి ఒకే ప్రాంగణంలో ఉండేలా చూసేందుకు కొత్త భవనం నిర్మిస్తున్నాం" అని తెలిపారు. చట్టసభలే అత్యున్నతం "ప్రజాస్వామ్యంలో చట్టసభలే సుప్రీం" అని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. శాంతిభద్రతలపై అంతకుముందు జరిగిన చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చట్టసభల్లో మాట్లాడిన దానికి చట్టపరంగా కొంత రక్షణ ఉంటుందని చేసిన వ్యాఖ్యపై భారాస సభ్యులు హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి మంత్రి సమాధానం చెబుతూ... చట్టాలు చేయొద్దని ఏ న్యాయవ్యవస్థ చెప్పదని, రాజ్యాంగం పరిధిలో విధానాలు రూపొందించే అధికారం పార్లమెంటరీ వ్యవస్థకు ఉందన్నారు.

**సీతక్క.. అక్బరుద్దీన్‌ల మధ్య వాగ్వాదం**

అంతకుముందు ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ మాట్లాడుతూ... "రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఘోరంగా ఉంది. మహిళలపై నేరాలు 4.8%, అత్యాచారాలు 28.9%, సైబర్ నేరాలు 43.33% పెరిగాయి. రాష్ట్రంలో డిమాండ్ కంటే 30% అధికంగా విద్యుత్ ఉన్నా కోతలు ఎందుకు విధిస్తున్నారు? అన్ని ఉద్యోగ నియామక పరీక్షలను ఉర్దూలో రాసే వెసులుబాటు కల్పించాలి. ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించాలి. రాష్ట్రంలో స్థిరాస్తి వ్యాపారం కుప్పకూలింది" అని ఆరోపించారు. మంత్రి సీతక్క జోక్యం చేసుకుంటూ... పోలీసులందర్నీ ఒకే గాటన కట్టడం సరికాదన్నారు. అక్బరుద్దీన్ తన చర్చను కొనసాగిస్తూ... తాను చెప్పింది మంత్రికి అర్థం కావడంలేదని, తనకు తెలుగు రాదని, మంత్రికి ఇంగ్లిష్, ఉర్దూ రావన్నారు. దాంతో సీతక్క మాట్లాడుతూ... తాను గూడెంలో పుట్టి, తెలుగు మాధ్యమంలో చదువుకున్నానన్నారు. మంచినీరు, విద్యుత్తు సమస్యల కారణంగా బలహీన వర్గాలకు ఇళ్ల కేటాయింపు ఆలస్యమవుతోందని చెప్పారు. అనుమతుల విషయంలో నిబంధనలు పక్కాగా పాటిస్తుండటంతో నిర్మాణ రంగం కొంత నెమ్మదించిందే తప్ప రియల్ ఎస్టేట్ కుప్పకూలిందనడం తప్పన్నారు. మంత్రి మాట్లాడుతుండగానే హరీశ్‌రావు నిల్చుని రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం జరుగుతోందని, నేరాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా మంత్రికి, హరీశ్‌రావుకు మధ్య వాగ్వాదం జరిగింది. చట్టసభలకు న్యాయవ్యవస్థ నుంచి రక్షణ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తేందుకు అనుమతి ఇవ్వాలంటూ హరీశ్‌రావు చేసిన వినతి సభలో గందరగోళానికి దారితీసింది. ఎప్పుడో జరిగిన చర్చకు ఇప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎలా లేవనెత్తుతారని మంత్రి శ్రీధర్‌బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. కానీ, తమకు అనుమతి ఇవ్వాల్సిందేనని భారాస సభ్యులు పలుమార్లు స్పీకర్ వెల్ ముందుకు వెళ్లారు. దీనికి స్పీకర్ ఆమోదించకపోవడంతో వాకౌట్ చేస్తున్నామంటూ బయటకెళ్లారు.

# కేటీఆర్ పై రెండు కేసులు నమోదు

- మొదటి పేజి తరువాయి

తప్పుడు ప్రచారం చేశారని నకిరేకల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ రజిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాస్ కాపీయింగ్ నిందితులతో తనకు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారని తన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. కేటీఆర్ తో పాటు క్రిషాంక్, కొణతం దిలీప్ తనపై తప్పుడు ఆరోపణలు చేశారని చెప్పారు. నిందితుడు చిట్ల ఆకాశ్ తన డ్రైవర్ అంటూ తప్పుడు ఆరోపణలు చేశారని తెలిపారు. ఈ క్రమంలో కేటీఆర్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ నేత ఉగ్గడ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుతో మరో కేసు నమోదయింది.

# హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను.. నేను తెలుగు బిడ్డను

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు హిందీ, ఇంగ్లీష్ రాదని చెబుతున్నారని, కానీ తాను తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానని ఆమె అన్నారు.

**పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం**

పంచాయతీరాజ్ సవరణ బిల్లును తెలంగాణ శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. పంచాయతీరాజ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ఈ బిల్లుపై చాలామంది సభ్యులు విలువైన సూచనలు చేశారని, ఈ బిల్లులో లేని అంశాలను సభ్యులు ప్రస్తావించారని తెలిపారు. సభ్యులు ప్రతిపాదనలు పంపిస్తే పరిశీలిస్తామని ఆమె వెల్లడించారు.రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు షెడ్యూల్ ఏరియాలో గుర్తించారని, ఆ చట్టాన్ని 1/70గా పిలుస్తారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక హక్కులు కల్పించేందుకు, అభివృద్ధి జరిగేందుకు 1/70 చట్టం కృషి చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఏజెన్సీ ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ అయితే అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారని ఆమె అన్నారు.ములుగును మున్సిపాలిటీగా చేసుకుంటున్నామని సీతక్క అన్నారు. ప్రజల అభిప్రాయం, కలెక్టర్లు పంపిన ప్రతిపాదనల ఆధారంగా మున్సిపాలిటీలుగా నవీకరిస్తున్నట్లు తెలిపారు. కొన్ని గ్రామాలు ఒక మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటున్నాయని, రెవెన్యూ పరంగా మరో మండలంలో ఉంటున్నాయని, ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మనం ఆమోదించుకున్నామని, కేంద్రం ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తే రిజర్వేషన్లు పెరుగుతాయని అన్నారు. అన్ని పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

## జపాన్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం

- మొదటి పేజి తరువాయి

వృద్ధికి కొత్త అవకాశాలను అందించడానికి నౌకానిర్మాణం, ఎలక్ట్రానిక్స్, రసాయనాలు, ఆటోమొబైల్స్, విద్య వంటి వివిధ రంగాలలో సహకారాన్ని అన్వేషించడంపై మా చర్చలు కొనసాగాయి" అని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# పేకమేడలా కూలిన ఐదంతస్తుల భవనం

- మొదటి పేజి తరువాయి

కలెక్టర్ వాహనాన్ని ఘటనాస్థలి వద్ద అడ్డుకున్నారు. పోలీసుల జోక్యంతో శాంతించారు. ఉపేందర్ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

**నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడంతోనే?**

భద్రాచలంలో శ్రీపతి అనే వ్యక్తి దాదాపు 30ఏళ్ల క్రితం ఇంటిని నిర్మించుకున్నట్లు తెలిసింది. ఈ ఇంటి సమీపంలో ఆలయాలు నిర్మించి, ఆధ్యాత్మిక ప్రచారం చేస్తున్నారు. కొన్నేళ్ల క్రితం మొదటి అంతస్తు నిర్మించారు. రెండేళ్ల నుంచి జీ5 వరకు స్లాబులు వేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారంటూ ఫిర్యాదులు వెల్లువెత్తగా.. అధికారులు రెండుసార్లు నోటీసులు ఇచ్చారు. దాంతో కొద్దినెలల పాటు పనులను నిలిపివేసినట్లు సమాచారం. ఆ తర్వాత ఎవరూ పట్టించుకోకపోవటంతో ఇటీవల తాపీ పనులు ప్రారంభించారు. జగదీశ్ కాలనీకి చెందిన చల్లా కామేశ్, లంబాడీ కాలనీకి చెందిన పడిశాల ఉపేందర్ తాపీపనికి వెళ్లినట్లు తెలిసింది. వీరిద్దరే వెళ్లారా? మరికొందరు ఉన్నారా అనేది స్పష్టత లేదు. అధికారుల నిర్లక్ష్యమే ఘటనకు కారణమంటూగిరిజన సంఘాల నాయకులు ఆందోళన చేశారు. శ్రీపతి దంపతులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే మీరు ఫాంహౌస్ లో హాయిగా ఉన్నారు

పీసీసీ పదవిని రేవంత్ రెడ్డి రూ. 50 కోట్లకు కొన్నాడని కోమటిరెడ్డి చెప్పారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే మీరు ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారని... లేకపోతే నిన్నటి నుంచి ఒక లెక్క, ఈరోజు నుంచి మరో లెక్క అన్నట్టుగా ఉండేదని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. ప్రతిపక్షమే లేకుండా చేసిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు తమకు నీతులు చెబుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ కు నాయకుడే లేడని... అసెంబ్లీకి రావడమే మానేశారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని కోమటిరెడ్డి విమర్శించారు. అప్పుడు సభలో మేము ఆరుగురం ఉన్నప్పుడు తమ గొంతు నొక్కారని... సభ మీ సొంతమా? అని మండిపడ్డారు. అధికారం లేకపోయేసరికి బీఆర్ఎస్ నేతలు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ గురించి మాట్లాడటం కంటే... ఆ సమయాన్ని ప్రజల కోసం కేటాయిస్తే బాగుంటుందని చెప్పారు.

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట


:ఏపీ లిక్కర్ వ్యవహారంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేస్తారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని సీఐడీకి ఫిర్యాదులు అందాయి. దీంతో సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. మిథున్ రెడ్డిని నిందితుడిగా చేర్చారు. దీంతో, ఆయన

ముందస్తు బెయిల్ కోసం గతంలోనే ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను విచారించిన ఏపీ హైకోర్టు మిథున్ రెడ్డికి తాత్కాలిక ఊరటను కల్పించింది. మిథున్ రెడ్డి పిటిషన్ పై ఏప్రిల్ 3న తీర్పును వెలువరిస్తామని... అంతవరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని సీఐడీ పోలీసులను ఆదేశించింది.మరోవైపు, టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నిన్న లోక్ సభలో ఏపీ లిక్కర్ కుంభకోణం అంశాన్ని లేవనెత్తారు. సభ కొనసాగుతుండగానే కేంద్ర హోం మంత్రి అమిత్ షా కృష్ణదేవరాయలును పార్లమెంట్ లోని తన కార్యాలయానికి పిలిపించుకుని లిక్కర్ స్కామ్ గురించి వివరాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ పరిణామాలు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తున్నాయి.

## ఉగాది ప్రతిభ పురస్కారం అందుకున్న గర్నేపల్లి సాయి రిషిత.

- భద్రాద్రి సంస్కృతిక వారధి తరపున చిన్నారి సాయి రిషిత కు దక్కిన ఫలితం.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,**భద్రాచలం కు చెందిన చిన్నారి గర్నేపల్లి సాయి రిషిత కు అతి చిన్న వయస్సు లోనే (ఆరవ సంవత్సర లోనే ) భద్రాద్రి సాంస్కృతిక వారధి తరుపున చిన్నారి కీ ఉగాది ప్రతిభ పురస్కారం అవార్డు ను ప్రముఖ నాట్య చార్యులు చల్లా కొండల రావు చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. చిన్నతనం నుంచే అనేక ప్రదర్శనలు ఇచ్చిన సాయి రిషిత కు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తల్లి తండ్రులు గర్నేపల్లి విజయ్ కుమార్ అనిత తెలిపారు.

## బాధిత కుటుంబాన్నికి ఆర్థిక సాయం అందజేత, సాయికుమర్ గౌడ్




**మార్చ్ 26 ( సీ కే న్యూస్) చెగుంట:**చేగుంట మండల్ వడియరం గ్రామానికి చెందిన కుర్ర లక్ష్మి, మరణించిన విషయం తెలుసుకొని చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాని పరామర్శించి 50 కిలోల బియ్యం అందచేసిన యువ నాయకుడు దుబ్బాక యూత్ ఊపా అధ్యక్షులు అంకన్న గారి సాయికుమర్ గౌడ్, మరియు వెంకట్ గౌడ్, ఈ కార్యక్రమంలో ఏకలవ్య, సంఘం( ఎరుకలి) సభ్యులు పాల్గొన్నారు


## రాష్ట్ర స్థాయిలో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు సిటీ స్టైల్ జిమ్ లో జిల్లాస్థాయి ఎంపిక పోటీలు.

- జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,**హైదరాబాదు లోని రామంతపూర్ లో ఏప్రిల్ నెల 18 19 తేదీలలో జరగబోయే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీల కు మరియు మే నెలలో జరగబోయే ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు, జిల్లాస్థాయి టీం కొరకు ఎంపిక పోటీలను భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్లో ఏప్రిల్ 1వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ మాస్టర్స్ అన్ని విభాగాలలో క్లాసిక్ మరియు ఎక్విప్డ్ ఎంపిక పోటీలను నిర్వహించడం జరుగుతుంది. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు మీ యొక్క ఏజ్ ప్రూఫ్ కొరకు ఒరిజినల్ ఆధార్ కార్డును తీసుకొని రాగలరు. ఈ యొక్క క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు. ఈ కార్యక్రమం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, ( భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ ) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ( జీవన్ హాస్పిటల్, భద్రాచలం) కోశాధికారి మహంతి వెంకటకృష్ణ జి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్ ), భూక్యా రంగా, జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభ నాయక్ ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ) తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కు హాజరైన మాజీ జడ్పిటిసి దంపతులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,**బూర్గంపాడు మండలం ముసల మడుగు గ్రామ పంచాయతీ రామాపురంలో గల తంగేళ్ల రామదాసు దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన బూర్గంపాడు మండల మాజీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత- రామకొండారెడ్డి దంపతులు వారితో పాటు తదితర పార్టీ నాయకులు గ్రామ పెద్దలు బంధుమిత్రులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల డిమాండ్ న్యాయమైనది.

- డీఎంఎఫ్ నిధులు చెల్లించి భూమి కొనుగోలు చేసి ఇవ్వొచ్చు.
- జర్నలిస్టుల నిరసన దీక్షలో పాల్గొన్న అమరుల కుటుంబాలు.
- ఏడవ రోజుకు చేరుకున్న నిరసన కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,**జర్నలిస్టులు తమ ఇండ్ల సాధన కోసం చేస్తున్న నిరసన న్యాయమైనదని సింగరేణి రిటైర్డ్ జీఎం ఎ. ఆనందరావు అన్నారు. కోడి కుయక ముందే సమాజాన్ని మేల్కొలి, ఎక్కడ ఏ సంఘటన జరిగిన తక్షణమే వార్త ప్రపంచానికి చాటిచెప్పే జర్నలిస్టులు దశాబ్ద కాలంగా ఇండ్ల స్థలం కోసం ఎదురుచూస్తున్నారని వారి కోరికను వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాజిక వేత్త, యువ నాయకులు బండి విజయ భాస్కర్ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించి మాట్లాడారు. రాజకీయ నాయకులు ప్రతిపక్షంలో వున్నప్పుడు జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను విస్మరించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎంఎఫ్ నిధులతో పట్టణంలో రోడ్డు మీదే రోడ్డు వేస్తూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, ఆ నిధులతో జర్నలిస్టు లకు ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలకు మానవత్వంతో నగదు చెల్లించి కొనుగోలు చేసి ఇవ్వవొచ్చని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టు ల న్యాయమైన డిమాండ్ ను తేర్చాలన్నారు. పర్యావరణ ప్రేమికుడు మొక్కల రాజశేఖర్ నిరసన శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. మొక్కల రాజశేఖర్ గా నన్ను ప్రపంచానికి పరిచయం చేసిందే మీడియా సోదరులని, అలాంటి మీడియా మిత్రులు తమ సమస్యల కోసం నిరసన చేపట్టడం ఎంతో బాధాకరమని అన్నారు. మీడియా వల్లే నాకు ప్రధాని మోడీ తో మాట్లాడే అవకాశం వచ్చిందని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని. కోరారు. ఏడవ రోజు దీక్షలో జర్నలిజం వృత్తి చేస్తూ మరణించిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారు ప్రభుత్వానికి మాకు స్థలం ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోవాలి వేడుకొన్నారు. ఈ సందర్భంగా తొలుత అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల, ఛానెళ్ల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ కార్యకర్తల కుటుంబాలను పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.



- సభ్యుడిగా ఉండి మరణించిన కార్యకర్తకు 2,00,000 /- చెక్ అందజేసిన రావులపల్లి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,** 2022 జూన్ 17న ప్రమాదవశాత్తు మరణించిన భద్రాచలం పట్టణం శాంతినగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సభ్యుడు తొండవరపు అర్జున్ మృతి చెందిన విషయాన్నీ తెలంగాణ భవన్ బి ఆర్ ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం కు తెలియజేయగా సభ్యుడిగా ఉండి మృతి చెందిన తొండవరపు అర్జున్ కుటుంబానికి వారి తండ్రి తొండవరపు జాను కి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అందిన రెండు లక్షల రూపాయలు చెక్కును బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆ కుటుంబానికి అందజేశారు...

ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నీ నమ్ముకున్న కార్యకర్తలకు వారి కుటుంబానికి ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చినా పార్టీ కష్ట కాలంలో అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు...

అనంతరం తొండవరపు జాను ఈ చెక్కు రావడానికి కృషి చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కు ధన్యవాదాలు తెలియజేశారు

ఈ చెక్కు అందజేసిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్,మండల నాయకులు రామకృష్ణ,బీసీ సెల్ గౌరవ అధ్యక్షులు గోసుల వెంకట శ్రీనివాస్, రేగుల నరసింహారావు తదితరులు ఉన్నారు..

## పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతి ఎంతో బాధాకరం.

- పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలి.
- భారత రాజ్యాంగాన్ని అనుసరించి ప్రభుత్వాలు మతసామరస్యాన్ని పెంపొందించాలి.
- భారత రాజ్యాంగం అమలు జరిగినప్పుడే ఎస్సి ఎస్టి బిసి మత మైనారిటీల హక్కులు రక్షింపబడతాయి.
- బీఎస్పీ మాత్రమే భారత రాజ్యాంగాన్ని రక్షిస్తుంది.
- తడికల శివకుమార్.
- బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు.



-- **సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 26,**భద్రాచలం పట్టణ కేంద్రంలోని బీఎస్పీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన అత్యవసర జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ మాట్లాడుతూ ప్రముఖ క్రైస్తవ మత బోధకులు పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ రాజమండ్రి కొవ్వూరు పరిసర ప్రాంతంలో అనుమానస్పదంగా మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆయనకు బీఎస్పీ పార్టీ తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని అన్నారు వారి కుటుంబానికి ఈ సమస్య నుంచి తిరిగి శక్తి పుంజుకునేందుకు ప్రకృతి వారికి శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు ప్రవీణ్ కుమార్ మృతి పట్ల ప్రజల్లో ఎన్నో అనుమానాలు ఉన్నాయని తక్షణమే ఆ అనుమానాలను నివృత్తి చేసే దానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు ప్రవీణ్ కుమార్ మృతి పట్ల సమగ్ర విచారణ చేపట్టి నిజం బయటపెట్టాలని తెలిపారు ప్రజల్లో ప్రవీణ్ కుమార్ మృతి పట్ల ఇన్ని అనుమానాలు రేకెత్తడానికి గల కారణం ప్రభుత్వాలు ఇటీవల కాలంలో మతసామరస్యం పట్ల ప్రవర్తిస్తున్నటువంటి వ్యతిరేక పద్ధతులేనని విమర్శించారు భారత రాజ్యాంగం అమలు జరిపినప్పుడే ఎస్సీ, ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలకు హక్కులు రక్షణ సాధ్యపడుతుందని ఆయన అన్నారు అంతటి గొప్ప భారత రాజ్యాంగాన్ని రక్షించాలని బహుజన సమాజ్ పార్టీ ఉద్యమిస్తుందని అందుకోసం ఆ హక్కులను పొందుతున్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మతమైనారిటీ లైన బహుజనులు బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించాలని బలపరచాలని తద్వారా బహుజన రాజ్యాన్ని స్థాపించాలని సామాజిక న్యాయాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కేసుపాక కృష్ణ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, పార్టీ జిల్లా కోశాధికారి పీక మల్లికార్జున్, పార్టీ భద్రాచల నియోజకవర్గ ఇన్చార్జ్ గుర్రాల దుర్గాభవాని పార్టీ పాల్వంచ మండల అధ్యక్షులు కోల్లపూడి ప్రవీణ్, పార్టీ బూర్గంపాడు మండల సీనియర్ నాయకులు సరోజినీ తదితరులు పాల్గొన్నారు

## ఆస్తిపన్ను బకాయిలపై 90% వడ్డీ రాయితీ




**సి కె న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన్ టైం సెటిల్‌మెంట్ (%బూ%) పథకంలో భాగంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఇంటి పన్ను బకాయిలపై 90% వడ్డీ రాయితీను అందించడానికి నిర్ణయం తీసుకుంది. ఈ రాయితీ 31-03-2025 లోపు చెల్లించిన వారికి మాత్రమే వర్తించనుంది.

అందువల్ల, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్ల ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఇంటి పన్ను బకాయిలను తక్షణమే చెల్లించగలరు. ఈ సౌకర్యం అందించేందుకు ప్రత్యేక పన్ను వసూళ్ల కౌంటర్లు డివిజన్లలో ఏర్పాటు చేయబడినాయి. పన్ను బకాయిదారులు తమ డివిజన్‌కు సంబంధించిన బిల్ కలెక్టర్‌కి లేదా మున్సిపల్ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్‌లో పన్ను చెల్లించవచ్చు.

బిల్ కలెక్టర్లు తమ డివిజన్ పరిధిలోని పన్ను బకాయిదారులను సంప్రదించి, ఈ వడ్డీ రాయితీ గురించి అవగాహన కల్పించి, వారితో పన్ను చెల్లింపును పూర్తిచేయించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారు ఆదేశాలు జారీ చేశారు.

అదనంగా, రెడ్ నోటీసులు అందుకున్న బకాయిదారులు కూడా ఈ వడ్డీ రాయితీని పొందే అవకాశం ఉంది. అయితే, 31వ తేదీ తర్వాత ఈ అవకాశం ముగియడంతో పాటు, మొత్తం పెనాల్టీతోనే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కావున, రెడ్ నోటీస్ అందుకున్న బకాయిదారులు వెంటనే తమ ఇంటి పన్నును చెల్లించుకొని ఈ 90% వడ్డీ రాయితీని వినియోగించుకోవాలని తెలియజేస్తున్నాము.

## పలు ఉద్యోగాల్లో ర్యాంకులు సాదించిన జూనియర్ సహాయకుడు




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్), మార్చి 26,**టేకులపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న ఎండి అఫ్రిద్ బిఈ మెకానికల్ ఇంజనీరింగ్ చదివారు. ఒకవైపు ఉద్యోగం చేస్తూ మరో వైపు అన్ని ఉన్నత పరీక్షలను రాశారు. చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ కు చెందిన సింగరేణి కార్మికుడు అహ్మద్ రజాక్, ఫాతిమా దంపతుల రెండో కుమారుడు అయిన ఎండి అఫ్రిద్ వరుసగా ఉద్యోగాలు సాధిస్తున్నారు. ప్రస్తుతం ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసి గతంలో ఆర్ఆర్బి, ఎన్ టీపీసిలలో ఉద్యోగాలను సాధించి ప్రస్తుతం టేకులపల్లి మండల తహశీల్దార్ ఆఫీస్ లో జూనియర్ సహాయకుడిగా పని చేస్తూ గ్రూప్ 4 జిల్లాలో 3వ ర్యాంక్ సాధించారు. గ్రూప్ వన్ లో 448 మార్కులు, గ్రూప్-2 లో 377 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 313 ర్యాంక్ పొందారు. గ్రూప్-3 లో 22వ ర్యాంకు సాధించడం విశేషం. ఒక జూనియర్ లెక్చరర్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 21 ర్యాంకు సాధించడంతో అఫ్రిద్ కు టేకులపల్లి మండల తహశీల్దార్ నాగ భవాని, ఉప తహసీల్దార్ ముత్తయ్య, కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందిస్తూ మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగస్తులకు తహశీల్దార్ కార్యాలయంలో అఫ్రిద్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

## వైద్యాధికారిని అభినందించిన సిబ్బంది





**పలమనేరు నియోజకవర్గం, గంగవరం మండలం, మార్చి 26 ,సీకే న్యూస్.** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా, జిల్లా స్థాయిలో, ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు అందుకున్న డాక్టర్ జె.శ్రీనివాసులును సిబ్బంది అభినందించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి మరియు జిల్లా క్షయ మరియు కుష్టు వ్యాధి నివారణ అధికారి వెంకట ప్రసాద్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం అందరికీ తెలిసిందే. గంగవరం మండలం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ లహరి మరియు సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అవార్డు అందుకున్న డాక్టర్ జె శ్రీనివాసులును సన్మానించారు. ఆయన మాట్లాడుతూ..

ఈ బహుమతి సిబ్బంది సమిష్టి కృషి వల్ల వచ్చిందని, అలాగే, ప్రతి సంవత్సరం ప్రభుత్వం వారు నిర్దేశించే అన్ని కార్యక్రమాలను, నూరు శాతం పూర్తి చేసి, గంగవరం పేరును జిల్లాలో మొదటి స్థానంలో ఉంచాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జె శ్రీనివాసులు, డాక్టర్ లహరి, సూపర్వైజర్ జ్యోతిశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదానికి కారణమైన వారిని జైలుకు పంపించాలి.



HUMAN RIGHTS CONSERVATION COUNCIL OF INDIA
(Human Rights Conservation Council for Social Service & Justice)
మానవ హక్కుల పరిరక్షణ సంస్థ
HRCCI
# 43/34, Sri Raamatha Nilayam, Prakash Nagar, KADAPA - 516004, A.P., INDIA
Web: www.hrcci.in Email: hrcci0319@gmail.com Whatsapp: 9440980009
T.S.State Office, Block No.28,Flat No.09,Mahalaxmi Vambay Colony, L.B.Nagar,Hyd-500074
PUNEM PRADEEP KUMAR. TG STATE SECRETARY - 9949460007,7799009009

30-07-2024

శ్రీయుత గౌరవనీయులైన
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి
(DPO) వారికి నమస్కరించి వ్రాయునది.

విషయం :- అక్రమ బహుళ అంతస్తు నిర్మాణం కూల్చివేసి తగు చర్యలు తీసుకొను నిమిత్తం.

అయ్యా !

పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణం ఏజెన్సీ ప్రాంత చట్ట పరిధిలో కలదు. గిరిజనుల హక్కుల కోసం వారి మనుగడ కోసం అనేక బలమైన చట్టాలను ప్రభుత్వాలు రూపొందించడం జరిగింది. భద్రాచలం పట్టణంలో గ్రామ పంచాయతీ కార్యాలయంకు 200 మీటర్ల దూరంలో శ్రీపతి సేవ సమితి అనే పేరుతో 6 అంతస్తులతో అక్రమ నిర్మాణం చేయుచున్నారు. 30 సంవత్సరముల క్రితం ఆరు గదుల ఇల్లు నిర్మించి యున్నారు. ఆ ఇంటిని ఒక అమ్మవారి ఆలయంగా మార్చి ఆలయం పేరుతో ఆలయం మీద ఆరు అంతస్తులు నిర్మిస్తున్నారు. అప్పటి పునాదులపై ఇంత పెద్ద భవనం నిర్మించడం శ్రేయస్కరం కాదు. ఈ నిర్మాణానికి గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు లేవు. 30 సంవత్సరాల క్రితం కట్టిన ఇంటిపై ఇలా ఆరు అంతస్తులు నిర్మించడం వలన భవిష్యత్తులో కూలి పెను ప్రమాదం సంభవించి అనేకమంది ప్రాణాపాయ బారిన పడే అవకాశం కలదు. ఏజెన్సీ ప్రాంత చట్టాల ప్రకారం భద్రాచలంలో ఎటువంటి బహుళ అంతస్తు నిర్మాణం చేపట్టకూడదు. కానీ చట్టాలను, నిబంధనలను ఉల్లంఘించి ఆ వ్యక్తి అక్రమ నిర్మాణం చేయుచున్నాడు. గ్రామపంచాయతీ అధికారులు నిర్మించవద్దని నోటీసు ఇచ్చినా వారి మాటను లెక్కచేయకుండా నిర్మించడం చట్టాలను, అధికారుల ఆదేశాలను ఉల్లంఘించడమే అవుతుంది. పాత పునాదులపై నిర్మిస్తున్న అక్రమ బహుళ అంతస్తు నిర్మాణాన్ని తక్షణమే కూల్చివేసి ప్రజల ప్రాణాలను, ఏజెన్సీ చట్టాలను రక్షించ వలసిందిగా తమరిని కోరి ప్రార్థించుచున్నాను.

ఇట్లు
తమ విధేయుడు
పూనెం ప్రదీప్ కుమార్, భద్రాచలం,
సెల్ : 9949460007, 7799009009

District Panchayat Office, Bhadradri Kothagudem Dist. 30 Jul 2024

ROOM NO. , NEW MARKET, SANTA GROUND, CHARLA ROAD, BHADRACHALAM, 507111, BHADRADRI KOTHAGUDEM DIST, TG.

Mar 26, 2025, 17:02



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 25,** ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా చట్ట ఉల్లంఘన జరిపి వందలాది అక్రమ బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారని అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లనే ఇంత ఘోర ప్రమాదం జరిగిందని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీపతి శ్రీనివాస్ అనే వ్యక్తి భక్తి ముసుగులో ఎటువంటి అనుమతులు లేకుండా 35 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇంటిపై 6 అంతస్తుల అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని తక్షణమే నిర్మాణాన్ని నిలుపుదల చేసి కూల్చివేయాలని ఎంతమంది అధికారులకు ఫిర్యాదు చేసిన ఉపయోగం లేకుండా పోయిందన్నారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య వివరించగా గ్రామ పంచాయతీ కార్యదర్శి పిలిపించి తక్షణమే అక్రమంగా నిర్మించిన అంతస్తులను కూల్చివేయాలని ఆదేశించిన గ్రామపంచాయతీ అధికారి పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి అధికారుల సూచనలను లెక్క చేయకపోవడం వల్లనే ఈరోజు ఇంతమంది చావుకు కారణమయ్యారని ఆయన అన్నారు. 9 అంగుళాల పిల్లర్ పై 6 అంతస్తులు ఎలా నిలబడతాయని అధికారులను ప్రశ్నించిన పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఐటీడీఏ పీవో, జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించమని వినతులు ఇచ్చిన పరిష్కారం జరగక ప్రాణాలు పోవడం జరిగిందన్నారు. దీనిపై గతంలోనే తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలు పోయేందుకు కారణమైన పంచాయతీ అధికారులపై కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకొని ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.





# ఫ్యూన్ పోస్ట్ కొరకు అంతర్గత సింగరేణి ఉద్యోగులకు వ్రాత పరీక్ష.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,**మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ నందు వివిధ విభాగాలలో పని చేస్తూ ఆఫీసు అటెండర్ చేయుట కు ఆసక్తి, అర్హత గల అంతర్గత ఉద్యోగుల కొరకు బుధవారం నాడు సీ ఈ ఆర్ క్లూబ్, భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ నందు వ్రాత పరీక్ష నిర్వహించారు.

ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్,ఏరియా డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ డిజిఎం (ఐఈడి) కె వెంకటరావు కలిసి ముందుగా సీల్డ్ కవర్లో ఉన్న ప్రశ్నావళిని ఓపెన్ చేసి అభ్యర్థులకు అందజేశారు. 4 పోస్టుల కోసం 09 మంది అభ్యర్థులు హాజరు కాగా వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 4 అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. పూర్తి పారదర్శకంగా జరిగిన ఇట్టి పరీక్ష ఫలితాలను బుధవారం నోటీస్ బోర్డు ద్వారా తెలియజేశారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఏరియాలో ఉన్న ఖాళీలకు అనుగుణంగా ఫ్యూన్ ఉద్యోగంలో నియామకం చేపట్టడం జరుగుతుందని డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్ రమేశ్ తెలియజేశారు.

ఈ పరీక్ష నిర్వహణకు సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ మరియు గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లిం కుటుంబాలను సంతోషంగా ఉంచేందుకే 'తోఫా' పంపిణి.

**పేదల ఆకలిని గుర్తిస్తున్న టిఎన్ఆర్ ట్రస్టు, ఖాజీమ్ అలి అభినందనీయులు.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా.**

**225 పేద ముస్లీం కుటుంబాలకు తోఫా పంపిణి.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),మార్చ్ 26,**రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ తోఫాను అందిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ రాష్ట్ర నాయకులు నయిం ఖురేషి అన్నారు. సుజాతనగర్ మండలంలో పరిధిలో 150 మంది, చుంచుపల్లి మండలం వుమ్మడి పెనగడప జీపీలోని 75 మంది పేద ముస్లీంలను గుర్తించి వారికి పండుగకు అవసరమయ్యే తోఫాను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ పేదల ఆకలిని గుర్తించి టీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ తాంద్ర వెంకటేశ్వర్రావు, ఆయన స్నేహితులు ఖాజీమ్ అలిలు తోఫా పంపిణికి తమ సహకారాన్ని అందించారని తెలిపారు. ప్రజాస్వామ్య భారత దేశంలో ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా అన్ని పండుగలను జరుపుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తోఫాలతో సరిపెట్టు కోకుండా ముస్లీం పేద కుటుంబాలకు అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు నిరుద్యోగ యువతకు శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బంగడుపుకు నేందుకు కుట్ర చేస్తున్నారని, ఈ కుట్రలను ప్రజలు గమనించి వారి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, టీఎన్ఆర్ భాద్యులు తాంద్ర బుచ్చిబాబు, కోదుమూరి పుల్లారావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, కొమారి హనుమంత రావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వ రావు, హనీష్, అల్లాహ బక్షా, కృష్ణ, నీదాల సుధాకర్, తాజుద్దిన్, మన్నే సంబశివరావు, బద్ధరావు, ఉదయ్, భాస్కర్, రవి, శ్రీను, ఖాసీం ఖాన్, రహీమ్ జానీ, జయచందర్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు బద్దం భగవంతు రెడ్డి దశదినకర్మలో పాల్గొన్న మండల నాయకులు,ప్రముఖులు,అభిమానులు.




**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి వారి తండ్రిగారు ఇటీవల పరమపదించినారు.

ఈరోజు వారి దశదినకర్మను ఫంక్షన్ హాల్ లో వారి కుటుంబ సభ్యులు కలసి కార్యక్రమం ఏర్పాటు చేసినారు,ఈ కార్యక్రమానికి మండల నాయకులు మాజీ జెడ్పిటిసి వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీటీసీ సమరామిరెడ్డి బంధుమిత్రులు అభిమానులు ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని కీర్తిశేషులు బద్దం భగవంతు రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.

# సమగ్ర విచారణ జరిపించాలి.

**ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,**భద్రాచలం పట్నంలో భవనం కూలిపోయిన దాని గురించి సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ తో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఫోన్లో మాట్లాడి తక్షణమే కూలిపోయిన భవనంలో ఇరుక్కుపోయిన కార్మికుల ను రక్షించాలని కలెక్టర్ ను ఆదేశించారు పోలీస్ రెస్క్యూటివ్ ఫైర్ అధికారులు అందరూ అక్కడే ఉండి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదేశించారు.

# నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ క్లబ్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి
- చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన కలెక్టర్



**సి కె న్యూస్ ప్రతినిధి :** నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ నిర్వహణ కొనసాగుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు వినతిపత్రం సమర్పించింది. ఐడీవోసీలో కలెక్టర్ ను బుధవారం కలిసి టీడబ్ల్యూజేఎఫ్ నేతలు వినతిపత్రం సమర్పించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణలో చోటు చేసుకుంటున్న లోపాలను సరి చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని వినతిపత్రంలో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ క్లబ్ ను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి లెక్కాపత్రం లేకుండా... ఆడిటింగ్ లు జరపకుండా దీనిని అడ్డగోలు వేదికగా మార్చారని ఫిర్యాదు చేశారు. ప్రెస్ క్లబ్ లో జవాబుదారీతనం లోపించిందన్నారు. ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ రుసుం వసూళ్లలో అనేక లోటుపాట్లు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి ఆడిటింగ్ చేయించి...ప్రభుత్వ అధికారి ద్వారా పర్యవేక్షణ చేయించాలని కోరారు. ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు ఇచ్చి ప్రభుత్వ అధికారి ద్వారా ఎన్నిక నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అప్పటి వరకూ అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేసి ఇకనైనా ప్రెస్ క్లబ్ నిర్వహణ సవ్యంగా సాగేలా చూడాలని కోరారు. ప్రెస్ క్లబ్ ఆడిటింగ్ లోపాల పైనా ప్రభుత్వ అధికారి ద్వారా విచారణ చేయించాలని విన్నవించడంతో ఈ మేరకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, వేగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్, షేక్ జానీపాష, సుభాన్, మేగా దేవేందర్, అర్షద్, యాకుబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

# శివాయిగూడెం కాలనీ ఇండ్ల లబ్దిదారులను ఆదుకోవాలి




**ఆర్డీవోను కలిసిన సిపిఎం ప్రతినిధి బృందం**

**సి కె న్యూస్ ప్రతినిధి,**ఖమ్మం జిల్లా- రఘునాధపాలెం మండలంలోని శివాయిగూడెం కొత్త కాలనీలో 900 మంది పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు బ్కె బ్యాక్‌కు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావును బుధవారం సిపిఎం ప్రతినిధి బృందం కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత కొంతకాలంగా సాగుతున్న శివాయిగూడెం కొత్తకాలనీ ఇళ్ళ స్థలాల సమస్య ఒక కొలిక్కి వచ్చిందని శివాయిగూడెం వద్ద అనేక మంది పేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్ళ స్థలాలు మంజూరయ్యాయని అట్టి స్థలాల్లో ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి ఇండ్ల పథకం కోసం పేద ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహాయం అందించాలని అట్టి ప్లాట్లను బ్కెబ్యాక్ చేపడుతున్నట్లు గతంలో ఎంఆర్వో తెలియజేయడం వలన లబ్దిదారులు ఆందోళనలో ఉన్నారు. దానికి వ్యతిరేకంగా పలు దఫాలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళనలు, పోరాటాలు నిర్వహించాము. ప్రభుత్వం నుండి సానుకూలంగా స్పందన వచ్చింది. ఇటీవల తహాశీల్దారు, పంచాయితీ సెక్రటరీలు లబ్దిదారులతో గొడవపడి బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. లబ్దిదారులపైన అధికారులు ఇలా నిర్లక్ష్యంగా ప్రవర్తించటం వలన సమస్య పరిష్కారం కాకుండా జటిలమయ్యే పరిస్థితి కనపడుతుందని ప్రతినిధి బృందం ఆర్డీవోకి తెలిపారు. ఈ విషయంపైన మీరు కలుగజేసుకొని పేదల్కెన లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు.

ఆర్డీవోను కలిసిన సిపిఎం ప్రతినిధి బృందంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, రఘునాధపాలెం సిపిఎం మండల కార్యదర్శి ఎస్.నవీన్‌రెడ్డి, డివిజన్ నాయకులు ఎస్.కె.సైదులు, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన సీఆర్పీ కుటుంబానికి ఆర్థిక సహాయం

**నర్సాపూర్ మండల ఉపాధ్యాయుల సంఘం**



**మార్చ్ 26 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలములో ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సిఆర్పీ ఎర్ర శ్రీనివాస్ ,సతీమణి లక్ష్మికి నర్సాపూర్ మండల ఉపాధ్యాయులు సేకరించిన 1,01,500/- రూపాయల

ఎస్.బి.ఐ ఫిక్స్ డ్ డిపాజిట్ బాండ్ ను జిల్లా విద్యాధికారి రాధ కిషన్, చేతుల మీదుగా చేగుంట మండల వనరుల కేంద్రంలో అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల విద్యాధికారి శ్రీ తారాసింగ్, ఉపాధ్యాయులు సామ్య , సంతోష్ కుమార్ , భీమ్ల మరియు అశోక్ గార్లు ఆపరేటర్లు రూప , బాలాగౌడ్ పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ విముక్తి యోధుడు ధర్మభిక్షం

- నిష్కలంక ప్రజా నాయకుడు - దండి సురేష్
- 14వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడిన యోధులలో బొమ్మగాని ధర్మభిక్షం ఒకరని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. మూడుసార్లు శాసన సభ్యునిగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన నిష్కలంక ప్రజా నాయకుడన్నారు. బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సమాజ చైతన్యం గురించి ఆలోచించిన ఘనుడని, సూర్యాపేట, నల్లగొండలలో హాస్టల్స్ ఏర్పాటు చేసి బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు విద్యను అభ్యసించాలని ప్రోత్సహించారన్నారు. నిజాం పాలనలో తెలంగాణ ప్రజల ఇబ్బందులను చూసి నిజాంను గద్దె దింపాలని ఆల్ హైదరాబాద్ స్టూడెంట్ యూనియన్లో చేరారని సురేష్ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చినప్పుడు ధర్మభిక్షం కీలక భూమిక పోషించారని, ధర్మభిక్షంను ఐదున్నర -ఏళ్ల పాటు ఘోర నిర్బంధాలకు గురి చేశారన్నారు. నిర్బంధాలకు వెరవక కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో కడ వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడి నల్లగొండ జిల్లాను ఎర్రగొండగా మార్చిన ఘనత ధర్మభిక్షానిదేనన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, గీతపనివారల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దూసరి శ్రీరాములు, తొండల సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, సైదా, మద్దోజు శ్రావణ్, ఇంద్రసేన, కార్యాలయ కార్యదర్శి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మద్య గేటు తెరిచినందుకు ధన్య వాదాలు:ఆర్జేసి కృష్ణ




**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం మద్య గేటు ను తెరిచి నందుకు త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ, అధ్యక్షులు సన్నె ఉదయ్ ప్రతాప్ ధన్య వాదాలు తెలిపారు.ఈ మేరకు బుధవారం కమిటీ ఆధ్వర్యం లో గేటు ప్రాంతాన్ని పరిశీలించి రైల్వే ఏ.డి.ఎన్ రమేశ్ బాబు కు బొకే అందించారు.అదేవిధంగా డ్రైనేజీ సమస్య పై ఆయనతో చర్చించారు.అలాగే త్వరలో రైల్వే అధికారులతో,మున్సిపల్ కమీషనర్ తో కూడాచర్చిస్తామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేటు తెరవడం పట్ల ధన్య వాదాలు తెలిపారు.దీనికి కృషి చేసిన రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లకు,సిపిఎం,సిపిఐ,టిడిపి, బీజేపీ నాయకులకు,ఛాంబర్ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆర్ యు బి ని నిర్మించాలని కోరారు.అప్పుడే సమస్య శాశ్వతం గా పరిష్కరించ బడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు చిన్ని కృష్ణా రావు, మెంతుల శ్రీశైలం,వ్యాపార వర్గాల బాధ్యులు కాళ్ళ పాపారావు,మన్నెం కృష్ణ,కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, యల్లంపల్లి వెంకట్రావు,సిపిఎం నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు,యర్రా శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య,రవి నాయక్ ,పాలడుగు పాపారావు,బొజెడ్ల రామ్మోహన్ ,పెనుగొండ ఉపేందర్, వడ్డెల్లి లెనిన్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా సద్వినియోగపరచుకోండి.

**జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీధర్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 26,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఫాక్స్ కాన్ హైదరాబాద్ బ్రాంచ్ ల నందు పనిచేయుటకు మొత్తం 500 ఖాళీలు భారత్ బయోటెక్ హైదరాబాద్ (50) ఖాళీలకు గాను ఉద్యోగాలు కలిపించేందుకు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పనా శాఖా ఆద్వర్యంలో మార్చ్ 28 అనగ శుక్రవారం నాడు జాబేమేళా, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, పాల్వంచ నందు నిర్వహించబడుతుంది. ఆకర్షణీయమైన జీతం ఇన్సెంటివ్ ఉంటుంది కావున ఈ సదావకాశాన్ని 18 నుండి 25 సంవత్సరములు గల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పన శాఖాధికారి కొండపల్లి శ్రీరామ్ తెలియ వేసినారు. కావున అభ్యర్థులు ఉదయం 10.00 గంటల నుంచే ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమెదు చేసుకోగలరు. సంప్రదించ వలసిన నెంబర్ రాజు హెచ్ఆర్ సెల్ నెం: 9603312002.
ఈ ఫోన్ నెంబర్లు మరింత సమాచారాన్ని తెలుసుకోవాలని జిల్లా ఉపాధిఅధికారి కొండపల్లి శ్రీరామ్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా వారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసినారు.

# భద్రాచలం గ్రామపంచాయతీ ఈ. ఓ పై చర్యలు తీసుకోవాలి.

- ఏజెన్సీ చట్టాల్ని తుంగలో తొక్కి ఇస్తారంగా బిల్డింగులు కడుతున్న వాటిపై చర్యలు తీసుకోకుండా వ్యవహరించిన ఈవో.
- మరణాలకి కారుకులైన ఈఓపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.
- సంబంధిత అధికారులు సహాయక చర్యలు చేపట్టాలి.
- సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,**గత కొంతకాలం నుండి భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆఫ్టర్ బిల్డింగులు నిర్మాణాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం గ్రామ పంచాయతీ ఈవోకు అనేక సందర్భాల్లో దరఖాస్తులు చేసిన పై అధికారులు వచ్చినప్పుడు మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారు. ఆ ఫలితంగా భద్రాచలం పట్టణంలో ఈరోజు బిల్లింగ్ కుప్పకూలి ఏడుగురు మృతికి కారుకులైన గ్రామ పంచాయతీ ఈఓపై సంబంధిత అధికారులపై చర్యలు



తీసుకోవాలని. కోరుకుంటున్నాం తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సహాయక చర్యల్ని చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# భవనంలో చిక్కుకున్న కార్మికులను రక్షించాలి...

- యుద్ధ ప్రాతిపదిక అధికారులు చర్యలు చేపట్టాలి.
- భవనానికి అనుమతులు మంజూరు చేసిన అధికారులపై చర్యలు చేపట్టాలి.
- బిఆర్ఎస్ పార్టీ డిమాండ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,**భద్రాచలం పట్టణం బోనాల వారి వీధిలో ఆరు అంతస్తుల భవనం కూలిన ఘటనలో చిక్కుకున్న కార్మికులను యుద్ధ ప్రాతిపదిక అధికారులు కాపాడాలని. అట్టి భవనానికి అనుమతులు మంజూరు చేసిన అధికారులపై చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ కోరారు..

నిరుపేద కుటుంబాలకు చెందిన కార్మిక వర్గం జీవనం కోసం పనికి వెళ్తే ఇలా జరగటం బాధాకరమని. దాదాపు పది నెలలుగా భవన నిర్మాణం జరుగుతున్న అధికారులు నోటీసులు ఇచ్చిన భవన యజమాని శ్రీపతి శ్రీనివాస్ గుట్టు చప్పుడు కాకుండా నిర్మాణ పనులు చేస్తున్నారని అధికారులు కూడా పనులు ఆపివేయడంలో విఫలమయ్యారని అన్నారు.....

యుద్ధ ప్రాతిపదిక అధికారులు చర్యలు చేపట్టి కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

# ఘనంగా కీర్తిశేషులు కూనపురి సాంబశివుడు 14వ వర్ధంతి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 26.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో ఈరోజు కీర్తిశేషులు ఉద్యమాల యుద్ధభేరి కూనపురి సాంబశివుడు 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు, ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి కార్పొరేషన్ చైర్మన్ మాజీ దూదిమెట్ల బాలరాజు యాదవ్ మరియు కూనపురి కుటుంబ సభ్యులు అభిమానులు టిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించినారు.

# ట్రైబల్ మ్యూజియం సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించిన ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,**గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఖండాంతరాలకు వ్యాపించడానికి భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన తెగలకు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడంతో వారి సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేసే విధంగా అవకాశం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి అన్నారు.

బుధవారం భద్రాచలంలోని ట్రైబల్ మ్యూజియం సంబంధించిన బ్రోచర్లను శాసనసభ ఆవరణ లోని తన ఛాంబర్ లో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, మట్టా దయానంద్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనుల జీవన విధానాలు సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు వేష భాషలు హస్త కళలను పాతకాలపు వస్తువులను వారి యొక్క వ్యవసాయ పద్ధతులను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఈ మ్యూజియం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. భద్రాచలంలో కొలువైయున్న ఈ సీతారామ చంద్రస్వామి దేవస్థానం పవిత్ర క్షేత్రంగా ఖ్యాతి గడిచిందని, దేశం నలుమూలల నుండి భక్తులు అక్కడికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారని, అటువంటి పవిత్ర క్షేత్రమైన భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో భద్రాచలం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని, ఇది స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. గిరిజన సంస్కృతి పరిరక్షణ ప్రభుత్వం తప్పనిసరిగా బాధ్యత తీసుకుంటుందని, గిరిజనుల జీవన విధానం సాంప్రదాయాలు క్రమంగా అంతరించిపోతున్న తరుణం లో నేటి యువతరానికి గిరిజనుల వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి మ్యూజియం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. గిరిజన కళాకారుల ప్రతిభ ప్రపంచానికి చాటెందుకు వారి కులవృత్తులను తయారు చేసుకొని మార్కెట్ చేసుకునేందుకు ఈ మ్యూజియం దోహదపడుతుందని, భద్రాచలం చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి ఈ మ్యూజియం ఏర్పాటు ఒక కీలకమైన అడుగు అని, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు సంబంధించిన మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపించిన ఐటీడీఏ పీవో రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.

# అక్రమ సంబంధమే కారణంగా మహిళ మృతి.....



**పెబ్బేరు మార్చి 26: (సి కే న్యూస్)** మండల పరిధిలోని రంగాపురం ఎబిడి లిక్కర్ కంపెనీ సమీపంలో ఒక మహిళ అనుమానాస్పదంగా మృతి చెందారు. బుధవారం తెల్లవారుజామున ఇటిక్యాల మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గొల్ల మద్దిలేటి పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి కి లొంగి పోయాడు. ఎస్సై క్లూస్ టీమ్ ను పిలిపించి సంఘటనా స్థలానికి నిందితుడు మద్దిలేటి తో పాటు చేరుకుని విచారణ తో పాటు కేసు రీకన్స్ట్రక్షన్ చేసారు. వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామానికి చెందిన గొల్ల మణెమ్మ (35)తో నిందితునికి గత ఐదు సంవత్సరాలుగా అక్రమ సంబంధం ఉందని, అదే క్రమంలో నిన్న రాత్రి ఇద్దరూ కలుసుకున్నట్లు నిందితుడు తెలిపారు. సదరు మహిళ మద్యం మత్తులో ఉన్నప్పుడు ఇద్దరు శారీరకంగా కలిసినప్పుడు వెక్కిళ్లు వచ్చి స్పృహ కోల్పోయిందని, తేరుకునే లోపు నోట్లో నుండి నురగలు వచ్చి అఛేతనంగా పడి ఉందని నిందితుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సిఐ రాంబాబు పెబ్బేరు ఎస్సై, హరిప్రసాద్ రెడ్డి,స్థానిక పోలీస్ సిబ్బంది, క్లూస్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంకు ఎర్త్ సైన్సెస్ మంజూరు చేయాలని సీఎంకు తుమ్మల వినతి.

**ఇప్పటికే పలుమార్లు వినతులు అందించిన మంత్రి తుమ్మల.**
**భవిష్యత్తులో జాతీయస్థాయి కార్యకలాపాలు.**
**విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సీఎం రేవంత్ హామీ.**
**సీఎం సానుకూల స్పందన పట్ల తుమ్మల హర్షం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఈ మేరకు అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో మంత్రి తుమ్మల కలిసి లేఖను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే అత్యున్నత కళాశాల అని యూనివర్సిటీ గా మారిస్తే అత్యంత ప్రయోజనం ఉంటుందన్నారు. దాదాపు 400 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల ఉందని 800 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. మైనింగ్ కళాశాలను విశ్వ విద్యాలయంగా మారిస్తే వేలాదిమంది శాస్త్రవేత్తలను తయారు చేయవచ్చు అన్నారు. నాగరికత తో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విశ్వ విద్యాలయం గా రూపాంతరం చెందితే ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం తో పాటు రాష్ట్రానికి దేశానికి ఖ్యాతిని తెచ్చి పెడుతుందన్నారు. ఎర్త్ సైన్సెస్ కు చెందిన వివిధ కోర్సులను అమలు చేస్తే పలు అంశాలలో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉందన్నారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు పర్యావరణ హితం కోసం, శాస్త్రవేత్తలను తయారు చేయడం కోసం యూనివర్సిటీ గా మార్చేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మలకు హామీ ఇచ్చారు. దీంతో మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధి ఉద్యోగం.. మైనింగ్ కళాశాలను యూనివర్సిటీ గా మారిస్తే వేలాదిమంది విద్యార్థులు శాస్త్రవేత్తలు గాను పలువురికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఎర్త్ సైన్సెస్ వర్సిటీ తో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి వస్తాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు



కల్పించే వీలు ఉంటుందని రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు చదువుతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశాలు అందిపుచ్చు కోవచ్చు అన్నారు.

# ఆడపిల్ల పుట్టడం అదృష్టం....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ ఇచ్చి శుభాకాంక్షలు అందజేయనున్న జిల్లా అధికారులు
- అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన పెంచేలా కృషి
- మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి తల్లాడ, మార్చి -26:** ఆడపిల్ల పుట్టడం అదృష్టమని, ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు.

రామచంద్రాపురం గ్రామంలోని బానోతు కృష్ణవేణి– భరత్ నాయక్ దంపతులకు 2025 మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శాలువాతో సన్మానించారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భగవంతుడు అవకాశం ఇస్తే

తనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటానని, ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు. చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా బాగా రాణిస్తున్నారని, ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాలలో అమ్మాయిలే ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు.

మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.

సునీతా విలియమ్స్ అనే మహిళ విజయవంతంగా అంతరిక్షంలో ఉండి వచ్చారని, అంతరిక్షంలో మహిళలు అడుగుపెట్టిన నేటి హైటెక్ యుగంలోనూ కొంత మంది ఆడపిల్లలపై వివక్ష చూపడం దురదృష్టకరమని అన్నారు. స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు.

ప్రతి రంగంలో మహిళలు రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందజేసి, ఇంట్లో అమ్మాయి పుడితే అదృష్టం అనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

అనంతరం బానోతు కృష్ణవేణి, అత్తగారైన బాణోత్ ఇందిరా మాట్లాడుతూ, ఈరోజు మాకు చిరస్మరణీయమైన రోజు అని, జిల్లా కలెక్టర్ గారు మా ఇంటికి వచ్చి మా అమ్మాయిని ఆశీర్వదించడం గొప్ప అనుభూతి అని, జిల్లా కలెక్టర్ చెప్పిన విధంగా అమ్మాయిని మంచిగా చదివించి ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేస్తామని, మా అమ్మాయి పెద్దైన తర్వాత కలెక్టర్ గారు ఇచ్చిన సర్టిఫికెట్ చూపెట్టి ఈనాటి విషయాలు తెలుపుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సత్రీమ్, తహసిల్దార్, గ్రామస్తులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్




**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఖమ్మం రూరల్ మండల ఎంఆర్ఓ రామ్ ప్రసాద్ , సీఐ రాజు, నాయకులు భూక్యా సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసం లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ను నెల రోజుల పాటు నిర్వహిస్తారన్నారు. వారికి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళా మార్ట్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి ....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఓపెన్ స్పేస్ లో పార్కింగ్ తో పాటు రిటైల్ బిజినెస్ ఏర్పాటు
- మహిళా మార్ట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మార్చి -26:** మహిళా మార్ట్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనం వద్ద పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ ముందు భాగంలో ఉన్న ఓపెన్ స్పేస్ లో పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, ఓపెన్ స్పేస్ లో టైల్స్ వేసి రిటైల్ బిజినెస్ క్రింద ఫుడ్, టీ స్టాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

మహిళా మార్ట్ వద్ద గ్లాస్ ఎంట్రీ ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా మార్ట్ నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని, నీట్ గా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ లో స్వశక్తి మహిళా సంఘాల చే తయారుచేసిన పదార్థాలు విక్రయించడం జరుగుతుందని, ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, అమ్మే మహిళ గ్రూప్ స్టోరీ నీ డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలని అన్నారు.

మహిళ మార్ట్ మొదటి అంతస్తులో ఉన్న రూం లను మార్కెట్ డిమాండ్ ప్రకారం ఉపయోగంలోకి తీసుకొని రావాలని అన్నారు. మహిళా మార్ట్ లో పెట్టే వస్తువుల స్టాక్ నిల్వలు పకడ్బందీగా భద్రపరిచేందుకు ఏర్పాట్లు ఉండాలని అన్నారు. మహిళా మార్ట్ లో పనిచేసే సిబ్బందికి లంచ్ రూమ్, ఇతర వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

మహిళా మార్ట్ లో బిల్లింగ్ విధానం, స్టాకింగ్ తదితర అంశాలపై మహిళలకు శిక్షణ అందించాలని, డి- మార్ట్ విధానంలో ఇక్కడ బిల్లింగ్ వ్యవస్థ ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మహిళా మార్ట్ వద్ద ఎల్.ఈ.డి లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలని, మహిళా మార్ట్ ను వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, అడిషనల్ డి.ఆర్డీఓ నూరోద్దీన్, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
- నిరుపేదలకు లక్ష రూపాయలు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి
- వారం రోజులలో మంజూరైన ఇండ్ల మార్కింగ్ పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మార్చి -26:** మండలాల్లోని పైలట్ గ్రామాలలో మంజూరు చేసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ప్రతి మండల కేంద్రంలో చేపట్టిన మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పురోగతి, పైలెట్ గ్రామాలలో గ్రౌండ్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల స్థితిగతుల వివరాలపై కలెక్టర్ మండలాల వారిగా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన 850 లబ్ధిదారులలో ఇంటి నిర్మాణానికి ముందు డబ్బులు పెట్టుకోలేని 369 మంది నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని నిర్ణయించామని అన్నారు. వారం రోజుల వ్యవధిలో వీరందరికీ రుణాలు అందించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

మండల కేంద్రాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఆరు మండల కేంద్రాలలో పనులు పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, సంబంధిత కాంట్రాక్టర్ తో అధికారులు మాట్లాడాలని, వచ్చే బుధవారం నాటికి ఇక్కడ పనులలో వేగం పెరిగి రెండు వారాలలో పనులు పూర్తి చేయలేని పక్షంలో సంబంధిత కాంట్రాక్ట్ రద్దు చేసి ఇతరులకు కేటాయించడం జరుగుతుందని అన్నారు.

ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న మోడల్ హౌస్ నిర్మాణం పనుల వద్ద లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి తక్కువ ఖర్చుతో మంచి ఇంటిని ఎలా నిర్మించుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణం ముందు సంపూర్ణ అవగాహన అందేలా చూడాలని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమమని, ప్రారంభించిన ఇండ్లు ఎట్టి పరిస్థితుల్లో మధ్యలో ఆగిపోవడానికి వీలు లేదని, ప్రణాళిక ప్రకారం జాగ్రత్తగా మన జిల్లాకు మంజూరు చేసిన ఇంటి నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలని అన్నారు.

పంచాయతీ కార్యదర్శి గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతి దశలో అధికారులు లబ్ధిదారులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలని అన్నారు.

గ్రామాలలో ఒంటరి మహిళలకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే ఇంటికి సంబంధిత ఎంపీడీవో, ఎంపీఓ లేదా పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు తీసుకొని నిర్మాణ పనులు జరిగేలా చూడాలని అన్నారు. మిగిలిన లబ్దిదారులు ఇంటి నిర్మాణానికి మార్కింగ్ చేసుకొని త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలని అన్నారు.



జిల్లాలో మంజూరైన 850 ఇందిరమ్మ ఇండ్ల పనులు గ్రౌండ్ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, వారం రోజులలో వీరంతా తప్పనిసరిగా మార్క్ ఔట్ జరిగేలా చూడాలని కలెక్టర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

ఎల్ 1, ఎల్ 2 విభాగాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పూర్తి వివరాలను అందించాలని అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పి సీఈవో దీక్ష రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య ,

ఈఈ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, ఈఈ పంచాయతీ రాజ్ వెంకటరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలి..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ఆర్థికంగా బలోపేతం కావడం మహిళలకు కీలకం
- గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మార్చి -26:** మనం ఎన్నుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం తనికెళ్ళలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల చిన్న చూపు ఉన్న దశలో ఎలాంటి చర్చ లేకుండానే మహిళలకు ఓటు హక్కును మన భారత దేశం కల్పించిందని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కాక పోవడమే మహిళల పట్ల ఉన్న వివక్షకు కారణమని గమనించిన ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు ప్రారంభించిందని అన్నారు.

చదువులో బాలుర కంటే అధికంగా బాలికలు రాణిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్ల పుడితే గర్వ కారణం అని చాటి చెప్పేందుకు జిల్లాలో గర్ల్ ప్రైడ్‌లి అనే వినూత్న కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, జిల్లాలో ఎక్కడ ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారి స్వీట్ బాక్స్ తో వెళ్ళి ఆ కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపడం జరుగుతుందని అన్నారు.

ప్రస్తుతం సంక్షేమ హాస్టల్లో ఉన్న బాలికలకు అధిక బాధ్యత ఉందని, మిమ్మల్ని ఆదర్శంగా తీసుకునేందుకు చాలామంది ఎదురు చూస్తున్నారని, మీరు రాణించి అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకొని నలుగురికి ఆదర్శం కావాలని కలెక్టర్ తెలిపారు.

గత తరాల మహిళలకు చదువుకునేందుకు అవకాశాలు లభించలేదని, తన అమ్మమ్మ పెళ్లి తర్వాత చదువుకున్నారని, ప్రస్తుతం తమ కుటుంబం అంతా చదువుకొని మంచి స్థానంలో ఉండేందుకు అమ్మమ్మ కారణమని, తన భార్య కూడా యూపిఎస్సి రాసి ఢిల్లీలో ఉన్నత బాధ్యతలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు.

ఎన్నికల సమయంలో మహిళలకు ధైర్యం కల్పించి ఎన్నికల విధులు కేటాయిస్తే చిత్తశుద్ధితో నిర్వహించి నాలుగు కోట్ల నగదు, మద్యం, బంగారం జప్తు చేసి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో కీలకమైన పాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. మహిళలకు చేయలేని పని అంటూ ఏదీ ఉండదని, మనలో ఉన్న సామర్థ్యంపై నమ్మకం పెంచుకోవాలని అన్నారు.

మన జీవితంలో ధైర్యం చేస్తేనే పైకి ఎదుగుతామని, ఇతరుల మాటలు పట్టుకుంటే ఏమీ సాధించలేమని అన్నారు. ప్రతి రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యాన్ని ప్రతి మహిళ నిర్దేశించుకోవాలని అన్నారు.

ఖమ్మం జిల్లా ప్రభుత్వ విద్యా సంస్థలలో ఉత్తమమైన ప్రతిభ కలిగిన విద్యార్థినులు ఉన్నారని, వీరికి ప్రైవేట్ కంపెనీలోఅవకాశం కల్పిస్తే తప్పనిసరిగా రాణిస్తారని, కంపెనీలకు విశ్వాసంగా ఉంటూ వాటి అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు.

చిన్నతనంలో 7వ తరగతి చదివే సమయంలో విజయలక్ష్మి మేడం అనే టీచర్ బోధన పద్ధతులు మార్చి తనపై తీసుకున్న శ్రద్ధ కారణంగానే తాను నేడు కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని అన్నారు. టీచర్ల విలువ ఎప్పటికీ మర్చిపోవద్దని, వారి శ్రమ ఫలితం వృధా కాకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మనం మరో నలుగురికి సహాయం చేయాలని, సమాజంలో ఇతరుల అభివృద్ధికి మనం తోడ్పాటు అందిస్తే వచ్చే సంతృప్తి మరో కార్యక్రమంలో ఉండదని కలెక్టర్ తెలిపారు.

జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి మాట్లాడుతూ మా పాప మా ఇంటి మణి దీపం అనే కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చదువు మాత్రమే మనల్ని కాపాడుతుందని, ఈ అంశం ప్రతి మహిళ గుర్తుంచుకోవాలని అన్నారు.

ప్రస్తుత జాబ్ మేళాలో మనకు వచ్చేది మొదటి అవకాశం మాత్రమేనని, హైదరాబాద్, బేంగళూరు వంటి నగరాల్లో అనేక అవకాశాలు వస్తాయని, మన ప్రతిభను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఇంటర్వ్యూ ప్రక్రియను పరిశీలించారు.

అంతకు ముందు ప్రిన్సిపాల్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురుకులం నిర్వహణ, అభివృద్ధి పనులపై సమీక్షించారు. జాబ్ మేళాలో వచ్చిన కంపెనీలు, ఉపాధి అవకాశాల గురించి చర్చించారు. జాబ్ మేళాలో ఎంపికైన మహిళలకు ఫైనాన్షియల్ ప్లానింగ్ పై శిక్షణ అందించాలని అన్నారు.

మహిళలకు ఆర్థిక స్వావలంబన చాలా ముఖ్యమని అన్నారు. ప్రస్తుతం వచ్చే జాబ్స్ ఎలా ఉంటాయ్, భవిష్యత్తులో ఎటువంటి అవకాశాలు వస్తాయి, ఎటువంటి కోర్సులు నేర్చుకోవాలి, రాబోయే రోజుల్లో మరో డీగ్రీ ఎలా పొందాలి వంటి అంశాలను ప్లాన్ చేసుకునేలా మహిళలను సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.

గురుకుల హాస్టల్ లో ఫర్నిచర్, బుక్స్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. మార్చి లోపు గ్రౌండ్ చేసేందుకు ఆస్కారం ఉన్న ప్రతిపాదనలు మాత్రమే పంపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రజిత, ఉపాధ్యాయులు, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థినులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు....





● జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
● 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం , మార్చి -26:**
జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.
బుధవారం జిల్లా కలెక్టర్, రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా సెంటర్ ను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న పరీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు.
రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరుగుతున్న మ్యాథ్స్ పరీక్షకు 250 మంది విద్యార్థులను కేటాయించగా, 100 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులను చెక్ చేసి లోపలికి అనుమతిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.
జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో చీఫ్ సూపరింటెండెంట్ కె. శేఖర్ రావు, డిపార్ట్మెంట్ అధికారి ఎన్. శ్రీనివాస చారీ, సిట్టింగ్ స్క్వాడ్ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎంపిహెచ్ఏ (ఎం) సిహెచ్. శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# భద్రాచలంలో కూలిన భవనంలో శిధిలాల కింద ఉన్న ఓ వ్యక్తిని కొన ఊపిరితో బయటికి తీసిన జిల్లా యంత్రాంగం...

**హుటా హుటీనా అంబులెన్స్ ఎక్కించి హాస్పటల్ కి తరలింపు...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 27,**
ఆరు అంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో శిధిలాల కింద ఉన్న వ్యక్తిని సుమారు 12 గంటలు కష్టపడి కొనఊపిరితో ఒక వ్యక్తిని బయటికి తీసుకు వచ్చిన జిల్లా అధికారులు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం పోలీస్ శాఖ మరి ఇతర శాఖల అధికారులు...
కూలిన భవనం పక్కన ఖాళీ ప్రదేశం ఉంది, అక్కడ భూమిలో నుంచి భవనం పునాదిలోనికి కన్నం తీసి పునాదిలో నుంచి గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లోర్ ను పగల కొట్టి గ్రౌండ్ ఫ్లోర్ లో పడి ఉన్న కామేశ్వర రావును రెస్క్యూ టీం చాక చక్యంగా బయటకు తీశారు.
ఉపేంద్ర అని ఇంకొక వ్యక్తి ఉన్నట్టు సమాచారం.
ఆ వ్యక్తికి ఎడమ కాలు తొంటి దగ్గర నుజ్జునుజు అయినది ఎడమ చేయి పూర్తిగా డామేజ్ అయినది హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి...
ఇంకా శిధిలాల కింద ఎంతమంది ఉన్నారు అనేది ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది




# శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర,సంతులిత , అభివృద్దే నా ధ్యేయం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి ( మార్చ్ 26) : సి కే న్యూస్** రూ.98 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీ సీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన :- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ
భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎం ఐ జి కాలనీ లో రూ. 98 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 98 లక్షల 50 వేల రూపాయల తో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా ఎం ఐ జి కాలనీ అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ రోజు 98 లక్షల 50 వేల రూపాయల తో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు,మరియు వరద నీటి కాల్వ నిర్మాణం వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, ఎం ఐ జి కాలనీ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు.



శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :
మంజూరైన అభివృధి పనుల వివరాలు
1. ఎం ఐ జి కాలనీ రూ.49.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీ సీ రోడ్ల నిర్మాణం పనులకు
1. ఎం ఐ జి కాలనీ రూ.49.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు
పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

● మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

**సి కే న్యూస్ మర్చి 26.అడ్డగూడూర్ మండల** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిదిలోని లక్ష్మిదేవికాలువ గ్రామానికి చెందిన పాగ్రేపాటి వెంకటేష్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించాడు. భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందినటువంటి కార్యకర్త కావడంతో వెంటనే స్పందించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ మృతి చెందిన కార్యకర్తకు సంబంధించిన ఎఫ్ ఐ ఆర్ కాపీలు మరియు పోస్టుమార్టం రిపోర్టులను భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపడం జరిగింది. దీని తో మృతి చెందిన కార్యకర్త కి భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు 2,00,000/-(రెండు లక్షల రూపాయల) చెక్కును అందజేశారు. అడ్డగూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు మరియు బిఆర్ఎస్ విద్యార్థి యువ నాయకులు బాలెంల అరవింద్ పార్టీ నాయకులు పాశం విష్ణు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఆర్.డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్- ఉత్తమతర విద్యా సంవత్సరానికి ఘన ముగింపు...




**ఇబ్రహీంపట్నం, మార్చి 26, సి కే న్యూస్** విద్యా రంగంలో విశిష్టమైన సేవలను అందిస్తూ, హోలిస్టిక్ ఎడ్యుకేషన్‌కు నూతన మార్గదర్శకంగా నిలుస్తున్న హెచ్.ఆర్.డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఈ విద్యా సంవత్సరాన్ని గొప్ప విజయంతో ముగించింది. విద్యా, క్రీడా, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలలో విద్యార్థులు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ, ఈ పాఠశాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం నందు ముందంజలో నిలిచింది. విద్యార్థుల అవగాహనను పెంచేందుకు ప్రత్యేకంగా నిర్వహించిన విద్యా ప్రదర్శనలు, శాస్త్రపరిశోధన ప్రాజెక్టులు, లీడర్షిప్ వర్క్‌షాప్‌లు గొప్ప స్పందన పొందాయి. విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించేందుకు సేవా కార్యక్రమాలు, చారిటీ ఈవెంట్లు నిర్వహించడంతోపాటు, వారి సహృదయాన్ని పెంపొందించడంలో కూడా మన పాఠశాల ముఖ్య పాత్ర పోషించింది. క్రీడా విభాగంలో విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో ప్రతిభను చాటారు. అంతేకాక, పాఠశాలలో నిర్వహించిన ఆంతరంగిక క్రీడా పోటీలు, సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల స్ఫూర్తిని మరింత పెంచాయి. మన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మాధురి మాట్లాడుతూ, మన పాఠశాలలో విద్య అనేది గ్రేడ్స్‌కు మాత్రమే పరిమితం కాదు, పిల్లల మనో వికాసానికి, నాయకత్వ లక్షణాలకు, సమాజం కొరకు మేలు చేయాలనే ఆలోచనకు పునాది వేయడమే మా లక్ష్యం" అని అన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి కలిసి ఈ విజయాన్ని సాధించేందుకు దోహదపడ్డాయని తెలిపారు. ఈ విద్యాసంవత్సరం పూర్తయినా, కొత్త ఆశయాలతో ముందుకు సాగేందుకు పాఠశాల సిద్ధంగా ఉంది. హెచ్.ఆర్.డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ తమ విద్యార్థులను ఉత్తమ వ్యక్తిత్వాన్ని రూపొందిస్తూ, సమాజానికి సేవ చేయగల గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎల్లప్పుడూ తమ విశిష్టతను నిరూపించుకుంటోంది.

# టియుడబ్ల్యూజే 143 మండల అధ్యక్షులుగా మంటిపల్లి సతీష్



**సి కే న్యూస్ మర్చి 26.అడ్డగూడూర్ మండల** మండల కేంద్రంలో నూతంగా యుడబ్ల్యూజే 143 మండల కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షుడు గా తెలంగాణ కేసరి పత్రిక విలేకరు మంటిపల్లి సతీష్ యాదవ్, ప్రజావాయస్ పత్రిక విలేకరు ప్రధాన కార్యదర్శిగా నీర్మాల వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షుడు చిత్తలూరి సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది... గౌరవ అధ్యక్షులు కడియం నాగయ్య, బాలెంల విద్యాసాగర్,కార్యదర్శిగా మార్త రమేష్, సహాయ కార్యదర్శి పెకడపల్లి శివకుమార్, సంయుక్త కార్యదర్శి చింత సుధాకర్, కార్యవర్గ సభ్యులు,చిన్నం వెంకన్న,పనుమటి సైదులు, మందుల నర్సయ్య,నిర్మల సందీప్, బాలెంల పరుశురాములు, బాలెంల కళ్యాణి దుర్గయ్య లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనను మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. రానున్న రోజుల్లో జర్నలిస్టులకు, మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై జర్నలిస్టు సమస్యలపై తన వంతు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు..

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసిన మహేష్ రెడ్డి

**( సి కే న్యూస్ టేక్మాల్ మార్చ్ 26)**
తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారిని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా వారిని కలిసిన అని మహేష్ రెడ్డి ఒక ప్రకటనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి త్రిశమ్మ గారికి టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ నూతనంగా ఎన్నికైన సందర్భంగా కార్యదర్శి మహేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.




# నాని సినిమాకు విజయ్..?





న్యాచురల్ స్టార్ నాని సినిమాకు విజయ్ పనిచేసే ఛాన్స్ వస్తుందా.. అదేంటి ఇద్దరు ఇప్పుడు స్టార్స్ కదా మళ్లీ కలిసి పనిచేసే అవకాశం ఉంటుందా అనుకోవచ్చు. ఇక్కడ ప్రస్తావించింది హీరో విజయ్ దేవరకొండ కాదు మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ గురించి. కాకినాడలో ఉంటూ సంగీతం మీద ఇంట్రెస్ట్ తో ఉన్న అతన్ని బేబీ సినిమాతో ఇండస్ట్రీకి తీసుకొచ్చారు ఎస్.కె.ఎన్, సాయి రాజేష్. బేబీ సినిమా సక్సెస్ లో విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ ఎంత ఇంపాక్ట్ చూపించాడో తెలిసిందే. ఆ సినిమాలో ఓ రెండు ప్రేమ మేఘాలిలా సాంగ్ సూపర్ హిట్ అయ్యింది.బేబీ సినిమా తర్వాత నాని నిర్మించిన కోర్ట్ సినిమాకు మ్యూజిక్ అందించాడు విజయ్ బుల్గానిన్. ఈ సినిమాకు కూడా ఒక మంచి మెలోడీ పాట ఇచ్చి సినిమాను రిలీజ్ ముందే ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాడు. ఇక సినిమాలో ఎలాగు స్టఫ్ ఉంది కాబట్టి ప్రేక్షకులను అలరించింది. కోర్ట్ సినిమాకు విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ కూడా మంచి ఇంపాక్ట్ కలిగించిందని చెప్పడంలో సందేహం లేదు.ఐతే టాలెంట్ ఎక్కడ ఉంటే అక్కడ నాని ఉంటాడు. అలాంటి వారికి ఛాన్స్ ఇస్తాడు. ఈ క్రమంలో విజయ్ బుల్గానిన్ కూడా నాని దృష్టిలో పడ్డాడు. నాని నిర్మించిన సినిమాలో ఛాన్స్ అందుకున్నాడు నెక్స్ట్ నాని హీరోగా చేస్తున్న సినిమాలో కూడా విజయ్ అవకాశం అందుకుంటాడేమో చూడాలి. నాని సినిమాకు విజయ్ మ్యూజిక్ అందిస్తే మాత్రం నిజంగానే ఆ రేంజ్ వేరేలా ఉంటుందని అనిపిస్తుంది.విజయ్ సినిమాలో మెలోడీస్ ఆడియన్స్ ని ఆకట్టుకుంటున్నాయి. ఇలానే కొనసాగితే కచ్చితంగా విజయ్ మరో సక్సెస్ ఫుల్ మ్యూజిక్ డరెక్టర్ గా మెప్పించే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. ఇప్పటికే విజయ్ ని రెండు మూడు సినిమాలకు బుక్ చేసుకున్నారని తెలుస్తుంది. నాని సినిమాలో ఛాన్స్ అందుకుంటే మాత్రం మ్యూజిక్ డైరెక్టర్ గా విజయ్ నెక్స్ట్ లెవెల్ కి వెళ్లినట్టే. ప్రస్తుతం నాని చేస్తున్న సినిమాలకు ఆల్రెడీ మ్యూజిక్ డైరెక్టర్ ఫిక్స్ అవగా రాబోయే సినిమాలకైనా విజయ్ కి ఛాన్స్ ఇస్తాడేమో చూడాలి.నాని హిట్ 3 రిలీజ్ కు రెడీ అవగా శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న ప్యారడైజ్ సినిమాకు అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. నాని ప్యారడైజ్ తర్వాతే ఏ సినిమా చేస్తాడన్నది చూడాలి.



నిధి షా మెరిసే సమిష్టిలో ప్రకాశవం తంగా



అదితి బుధతోకి ఎరుపు రంగులో మెరిసిపోయింది

## టాలీవుడ్ నటి డేటింగ్ గుట్టు రట్టు





ఆమె, అతడు బిగ్‌బాస్ కంటెస్టెంట్స్.. అతడు బిగ్ బాస్ విజేత కూడా. ఆ ఇద్దరి మధ్యా ఏదో నడుస్తోందని గుసగుసలు వినిపించాయి. అయితే వాటిని ఆ ఇద్దరిలో ఎవరూ ధృవీకరించలేదు. చివరికి ఇప్పుడు ఒక కార్యక్రమంలో అతడు ఓపెనయ్యాడు. ఆమెతో రిలేషన్ లో ఉన్నానని అన్నాడు. లక్షలాదిగా జనం షో చూస్తున్న సమయంలో అతడు చేసిన వ్యాఖ్యలు క్షణాల్లో అంతర్జాలంలో వైరల్ అయ్యాయి.

అలా తెలుగు నటి మన్నారా చోప్రా డేటింగ్ గుట్టు రట్టయింది. అతడు ఎవరో కాదు.. బిగ్ బాస్ ఓటీటీ 2 విజేత ఎల్విష్ యాదవ్. అతడితో సంబంధంలో ఉన్న విషయాన్ని మన్నారా చోప్రా అంగీకరించనూ లేదు.. అలాగని కొట్టి పారేయనూ లేదు. దీంతో ఆల్మోస్ట్ మౌనం అంగీకారమేనని అంతా భావిస్తున్నారు.మన్నారా చోప్రా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలు. జక్కన్న, తిక్కా, రోగ్, సీత వంటి తెలుగు చిత్రాలలో నటించింది. ఇప్పుడు యూట్యూబర్, బిగ్ బాస్ %ు% 2 విజేత ఎల్విష్ యాదవ్‌తో కలిసి సన్నిహితంగా మెలుగుతోంది. ఈ జంట ఇటీవల 'లాఫ్టర్ చెఫ్స్ 2'లో కనిపించింది. దీంతో డేటింగ్ వ్యవహారం రచ్చకెక్కింది. ప్రస్తుతం పంజాబీ సినిమా ఓహి చాన్ ఓహి రాతన్ చిత్రీకరణలో బిజీగా ఉన్న మన్నారా డేటింగ్ పుకార్లపై స్పందించాల్సి ఉంది.